క్లుప్తంగా

వెంకన్న ఆదాయం రూ.2.78లక్షలు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో హుండీ కానుకల ఆదాయం రూ.2,78,564 వచ్చిందని ఈఓ శ్యామలరావు తెలిపారు. బుధవారం దేవదాయ శాఖ ఈఓ మాధవి, అర్చకులు, పెద్దల సమక్షంలో హుండీలను తెరవగా, 92 రోజులకు ఈ ఆదాయం సమకూరినట్లు చెప్పారు. కార్యక్రమంలో అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు, వేంకట రామానుజ సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పోతన జయంతి



పోతన పద్యాలతో విద్యార్థులు

గార: బమ్మెర పోతన సారంశాలు నేటి యువ తరానికి అవసరమని ఆడవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భోగెల ఉమామహేశ్వర రావు అన్నారు. గురువారం బమ్మెర పోతన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు యోద, కేశిని, గాయత్రి, గగణ, జీవన్, మోహిత్‌లతో భాగవతంలోని పలు పద్యాలను రాగయుక్తంగా చదివించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సోనిమి పాపారావు పాల్గొన్నారు.

జగన్నాథవలసలో వైద్య సేవలు



రక్త పరీక్షలు చేస్తున్న వైద్యురాలు అనూష

జి.సిగడాం: మండలంలోని జగన్నాథవలస గ్రామంలో గురువారం పలువురికి వైద్య సేవలు అందించారు. స్థానిక పీహెచ్‌సీ ఎంఎల్‌హెచ్‌పీ కింజరాపు అనూష రోగులకు రక్త నమూనాలు, బీపీ, సుగర్ పరీక్షలు చేశారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ గ్రామంలో అంటురోగాలు ప్రబలకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరాలు ఉంటే తక్షణమే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి



బాలికలకు రక్తహీనత మందులను వేస్తున్న ఆశ కార్యకర్తలు

జి.సిగడాం: మండలంలోని బాతువ జెడ్పీహెచ్‌ఎస్‌లో బాలికలకు రక్తహీనత రాకుండా ఉండేందుకు హెచ్‌ఎం పి.దుర్గాభవాని సమక్షంలో ఆశ కార్యకర్తలు సుశీల, నారాయణమ్మ గురువారం మందులు వేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ రక్తహీనంతో ఉన్న బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ఆర్.వి.సాయిరామ్‌కుమార్, ఎం.చిన్నారావు, కె.ఈశ్వర్, సత్యనారాయణ, బి.దేవి, ఎస్.మురళి. కె.మాధవి, బి.గౌరీశ్వరరావు, పి.మాణిక్యాలరావు, ఎం.రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం సీజ్

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పెదపాడు పరిసర ప్రాంతంలో ఆటోలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం గురువారం స్వాధీనం చేసుకున్నారు. చిలకపాలెం, నరసన్నపేట పరిసర ప్రాంతాల్లో బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆటోడ్రైవర్ గుడ్ల లీలాకుమార్ తెలిపారు. మొత్తం 592 కేజీల బియ్యాన్ని సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆటోను సీజ్ చేసి డ్రైవర్/వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కళ్లేపల్లిలో అన్నదానం



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అన్నదానం నిర్వహించారు. సుమారు రెండు వేల మంది వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

సాక్షి ఫోకస్



రాగోలు సమీపంలో గొయ్యిలోనే వాహనచోదకుల పాట్లు



కొత్త రోడ్డు వద్ద ఏర్పడిన భారీ గొయ్యి

నిత్యం నరకం!

కొత్త రోడ్డు నుంచి రాగోలుకు వెళ్లే దారిలో అడుగుకో గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనచోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. వాహనాలు కూరుకుపోయేంత భారీగా గోతులు ఏర్పడటంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. గోతుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాటిని గమనించక వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బుధవారం రాత్రి ఓ మినీ వాహనం కూరుకుపోగా, గురువారం ఉదయం భారీ లారీ గొయ్యిలో దిగిపోయింది. దీందో పోలీసులు ప్రొక్లెయినర్ సాయంతో బయటకు తీయాల్సి వచ్చింది.

– శ్రీకాకుళం రూరల్



కూరుకుపోయిన లారీని బయటకు తీస్తున్న దృశ్యం



స్తంభించిన ట్రాఫిక్

జయజయ శుభకర వినాయక..



ఫాజుల్‌బాగ్‌పేట దేవాంగుల వీధిలో 108 ప్రసాదాలతో నైవేద్యం సమర్పణ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం పలు ఆలయాలు, మండపాల వద్ద హోమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. మంగువారి తోటలోని సంపత్ వినాయక ఆలయంలో దంపతులచే చండీహోమం, దీపారాధన జరిగింది. విజయగణపతి ఆలయంలో మూలమంత్ర సహిత అష్ట ద్రవ్యాలతో గణపతి హోమం నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్ శర్మ, సూర్యనగేష్ శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బొంతావారి వీధిలోని కృష్ణార్జున మందిరంలో భక్తిశ్రద్ధలతో గణపతి హోమం జరిగింది. ఫాజుల్‌బాగ్ పేటలోని దేవాంగుల వీధిలో గౌరీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతికి 108 ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. పీఎస్



పీఎస్‌కాలనీ మండపంలో భజన

కాలనీ మెయిన్‌రోడ్డులోని వరసిద్ధి వినాయక మండపం వద్ద నరసన్నపేట మండలం యారబాడు బృందం ప్రత్యేక భజన చేశారు. ఇలిసిపురం రైతుబజారు ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

జి.సిగడాం మండలంలో..



జి సిగడాం: బాతువలోని దబ్బాడ వీధిలో వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు



కృష్ణార్జున మందిరంలో గణపతి హోమం

జి.సిగడాం: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లోనూ వినాయక నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ గ్రామంలో భక్తులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజలు చేపడుతున్నారు. గురువారం అన్నదానం, పలు వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



మంగువారితోటలో చండీహోమం



విజయగణపతి ఆలయంలో గణపతి హోమం



ఇలిసిపురంలోమహాన్నదానం

ఉపనిషన్మందిరంలో ఆధ్యాత్మిక ప్రసంగం



శాంతమ్మను సత్కరిస్తున్న మందిర సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ఉదాహరణ కావ్యాలంటే సాహిత్య ప్రక్రియ అని, దేవీ దేవతలకు స్తోత్ర రూపమని పిలకా శాంతమ్మ అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో సాహిత్య గణపతి ఉత్సవాలలో భాగంగా 'ఉదాహరణ కావ్యాలు–సాహిత్య పరిశీలన' అనే అంశంపై గురువారం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజుల కాలంలో కావ్యాలు ప్రాశస్త్యం పొందాయని, వీటిలో సంగీత, సాహిత్యాలకు ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. అనంతరం వక్తను మందిరం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పతంజలి శాస్త్రి, ఎం.మోహనరావు, కోమలరావు, ఎన్.నరసింహమూర్తి, వెంకటరమణ, త్రినాథరావు, విశ్వేశ్వరరావు, డి.జి.పట్నాయిక్, చంద్రరావు, అనూరాధ, సరస్వతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు అందించాలి



మండల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నారాయణపురం కుడికాలువ ద్వారా శివారు భూములకు సాగునీరు ఖరీఫ్ పూర్తి అయ్యేవరకు అందజేయాలని సభ్యులు కోరారు. జగనన్న కాలనీలకు మెరుగైన విద్యుత్ సరఫరా, లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. సీజనల్ వ్యాధులు నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. ఉపాధి పనులకు సంబంధించి మెటీరియల్ కాంపోనెంట్ పనుల ప్రతిపాదనల మేరకు సకాలంలో ప్రారంభించాలన్నారు. మండలంలోని 28 పంచాయతీలు యూనిట్‌గా విజయవాడ భారీ వరదలు, తుఫాన్ నష్టాలకు విరాళాలు సేకరించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఎంపీడీఓ ఆర్.రమాదేవి, పరిపాలనాధికారి పీవీఎస్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ నారాయణ రావు, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

గొప్ప కళాకారుడు కృష్ణరామ్‌ప్రసాద్



ఆకట్టుకున్న మృదంగ లయ విన్యాసం



మావుదూరు సూర్య ప్రసాదరావుకు సత్కారం

శ్రీకాకుళం కల్చరల్: గొప్ప మృదంగ కళాకారుడు మండా కృష్ణరామ్ ప్రసాద్ అని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తరిణి కృష్ణ స్మారక ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ మృదంగ కళాకారుడు మండ కృష్ణ రామ్ ప్రసాద్ 76వ జయంతి ఉత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.జగన్మోహనరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రా జిల్లాలో మేటిగా నిలిచిన కళాకారుడు కృష్ణరామ్ ప్రసాద్ అని అన్నారు. అనంతరం క్రిష్ణరామ్ ప్రసాద్ స్మారక మృదంగ పురస్కారాన్ని ప్రముఖ మృదంగ విద్వాంసుడు మావూడూరు సూర్యప్రసాదరావుకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సూర్యప్రసాదరావు లయ విన్యాసంలో మండ శ్రీనివాసరావు, బంకుపల్లి దుర్గ శ్రీనివాస శర్మలు వాద్య సహకారం అందించగా, మావుడూరు సత్యనారాయణ శర్మ గాత్ర సహకారం అందించారు. కార్యక్రమంలో నిక్కు అప్పన్న, నుసరాపు లక్ష్మీగణపతి శర్మ, కార్యదర్శి బుర్రి కుమార రాజా, లోకనాథం రామలింగస్వామి, చిట్టి వెంకటరావు, ఎం.వి.కామేశ్వరరావు, మేనేజింగ్ ట్రస్టీ మండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

15న ఆచార్య రోణంకి జయంతి

టెక్కలి: బహు భాషా కోవిదుడు ఆచార్య రోణంకి అప్పలస్వామి జయంతి సందర్భంగా ఈ నెల 15న టెక్కలిలో సాహిత్య సాంస్కృతిక సమాఖ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బి.అయ్యబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఉద యం 9 గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

మెడికల్ వేస్ట్ విభాగం ఏర్పాటుకు స్థల పరిశీలన

టెక్కలి: టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం, బయో మెడికల్ వేస్ట్ విభాగం నిర్మాణానికి అనుకూల మైన స్థలాన్ని గురువారం ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణానికి ఆనుకుని కొంత ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించడంతో, రెవె న్యూ అధికారులతో సర్వే చేయించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. వీరితో పాటు వైద్యుడు కె.లక్ష్మణరావు, స్థానిక నాయకుడు బి.శేషగిరి ఉన్నారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం



సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

కోటబొమ్మాళి/కంచిలి : సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి మృతి చెందడం బాధాకరమని కోటబొమ్మాళి – సంతబొమ్మాళి యూటీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎంఈఓ కార్యాలయంలో సీతారాం చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గొండు నారాయణరావు, మెండ గోవిందరావు, వై.వాసుదేవరావు పాల్గొన్నారు. సీతారాం ఏచూరి మృతి పట్ల కంచిలి మండల సామాజిక కార్యకర్త మాదిన మార్కండేయులు సంతాపం తెలియజేశారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి

సోంపేట: మండలంలో ఆలస్యంగా వరినాట్లు వేస్తున్న రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. గొల్లూరు, ఉప్పలాం, సిరిమామిడి పంచాయతీల పరిధిలోని పొలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారు చివర్లు 10 సెంటీమీటర్లు తుంచి నాట్లు వేసుకోవాలన్నారు. చదరపు మీటరుకు 44 మొనలు నాటుకోవాలని, మొనకు 8 నుంచి 10 మొక్కలు ఉండాలని సూచించారు. ఎకరాకు 15 కిలోల పొటాష్, 25 కిలోల డీఏపీ, 25 కిలోల యూరియా వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రమ

రణస్థలం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నామని ఇన్‌చార్జి సూపర్‌వైజర్ చిల్ల రమ అన్నారు. ఐసీడీఎస్ పీఓ ఝాన్సీబాయ్ ఆదేశాల మేరకు మండలంలోని కోష్ట సెక్టర్ పరిధిలోని చిల్లపేటరాజాం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం మాసోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకహారం లోపం తలెత్తకుండా సంపూర్ణ పోషకాలతో కూడిన 15 పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు రకాల పోషక విలువలు గల పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అమ్మాజీ, ముగతమ్మ, ఏఎన్ఎం రమణి, చిల్ల శ్రీనివాసరెడ్డి, జి.రాముడు, గుర్ల సింహాద్రి, అల్ల కోటిరెడ్డి, అల్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



పి.నాగయ్య(ఫైల్)

కాశీబుగ్గ: పలాస మండలం చినంచల గ్రామానికి చెందిన పొట్నూరు నాగయ్య కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పొట్నూరు రాజేష్ గురువారం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం నుంచి కనిపించడం లేదని పేర్కొన్నారు. వివరాలు తెలిసిన వారు 9666625506 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఏఎస్ఐ సంజీవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోలార్ రూఫ్‌టాప్‌లపై అవగాహన

వజ్రపుకొత్తూరు: ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనలో భాగంగా సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ పి.యోగేశ్వర రావు అన్నారు. పెద్దమురహరిపురంలో సర్పంచ్ గొరకల వసంతరావు అధ్యక్షతన స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఈ ఐ.కృష్ణమూర్తి, ఏఈ జి.వి.రమణ, మాజీ సర్పంచ్ పిరియా శివప్రసాద్, కొమరల్తాడ సర్పంచ్ చింత రాజు తదితరులు పాల్గొన్నారు.